సూర్య

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,5 మార్చి 2024



# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ద్వారంపూడి



**- ఓఎన్‌జిసి పరిహారం, నిరసన ఉద్యమంపై చర్చ**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. కాకినాడ సిటీ నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై సీఎంతో చర్చించారు. ముఖ్యంగా ఓఎన్‌జిసి కార్యకలాపాల కారణంగా ఇబ్బందులు పడుతున్న మత్స్యకారుల సమస్యలను ఎమ్మెల్యే ద్వారంపూడి సీఎం దృష్టికి తీసుకువచ్చారు. నష్టపరిహారం కోసం మత్స్యకారులంతా శాంతియుత పోరాటం చేస్తున్న విధానాన్ని వివరించారు. ఓఎన్‌జిసి, రిలయన్స్ వంటి సంస్థల వల్ల ఉపాధిని కోల్పోతున్న మత్స్యకారులకు నష్టపరిహారం ఇవ్వాల్సిన ఆవశ్యకతను, ఉద్యమాన్ని ఆయన సీఎంకు వివరించారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, మత్స్యకారులకు న్యాయం చేసేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ద్వారంపూడి తెలిపారు.

# సెక్టార్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి



**- ఎన్నికల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ యం.విజయ సునీత పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ సమావేశం హాలులో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ సోమవారం సాయంకాలం సమీక్షించారు. ప్రారంభం నుండి పూర్తయ్యేవరకు సెక్టార్ అధికారులదే పూర్తి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సెక్టార్ అధికారులు, 11 మండలాల తసీల్దారులు, పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ విజయ సునీత, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్, జిల్లా అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహల్లి, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చైతన్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 399 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా



59 మంది సెక్టార్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సరళిపై అదేవిధంగా పోలింగ్ విధులపై సెక్టార్ అధికారులందరికీ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సెక్టార్ అధికారులు, పోలీసు అధికారులు కలిసి రూట్ మ్యాప్‌లు తయారుచేసి సంతకాలు చేసి రూటు మ్యాపులు సమర్పించాలన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతీ పౌరుడు నిర్భయంగా వారికి నచ్చిన గుర్తులపై ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఏ సమస్య అయినా ఉంటే రిటర్నింగ్ అధికారికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. ఈవీఎంలపై సెక్టార్ అధికారులు అందరికీ శిక్షణ ఇచ్చిన తర్వాత పోలింగ్ అధికారులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈవీఎంలు పనిచేయకపోతే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, ఈవీఎంలు ఎట్టి పరిస్థితుల్లోనూ సొంతంగా మరమ్మత్తులు చేయరాదని కలెక్టర్ తెలిపారు. ఈవీఎంలు ఎన్నికలు జరుగు ముందు రోజునుండి ఎన్నికలు పూర్తి అయ్యేవరకు అదేవిధంగా స్ట్రాంగ్ రూములో భద్రపరిచే వరకు సెక్టార్ అధికారులదే పూర్తి బాధ్యతనికలెక్టర్ తెలిపారు. ప్రతీ పోలింగ్ బూత్ లో ఎంతమంది ఓటర్లు ఉన్నది, అదేవిధంగాఎంతమందిఓటుహక్కు వినియోగించు కున్నది సంబంధిత ఫారం నింపి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈవీఎంలు తీసుకున్న వెంటనే సెక్టార్ అధికారులు క్రాస్ చెక్ చేసుకోవాలన్నారు. ఈవీఎంలు అసెంబ్లీకి, పార్లమెంటుకు వేరువేరుగా ఉంటాయని, అదేవిధంగా పార్లమెంటుకు, అసెంబ్లీకి స్ట్రాంగ్ రూములు వేరే వేరే ఉంటాయని కలెక్టర్ తెలిపారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎవరికి సెలవులు ఇవ్వరాదని సంబంధిత శాఖల అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు.ఏఎస్పీ జగదీష్ అడహల్లి మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వ త్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులను, పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీసు అధికారులు సెక్టార్ అధికారులు కలిసి నియమించిన రూట్లు పరిశీలించి పూర్తిస్థాయిలో రూట్ మ్యాప్‌లు తయారుచేసి సిద్ధంగా పెట్టుకోవాలన్నారు.ఈ సమావేశంలో తహసిల్దార్లు ఎ.కృష్ణజ్యోతి, శ్రీమన్నారాయణ,పీ.వీ.చలపతిరావు,పినాగమణి, ఎ.వి.రామారావు, డి.వి.సత్యనారాయణ, వేణుగోపాల్, నాగరాజు, సబ్ కలెక్టర్ ఆఫీస్ పరిపాలనా అధికారిణిసత్యసులోచన,డిప్యూటీ తాసిల్దార్లుశ్రీధర్, బి.రాజు,సెక్టర్ అధికారులు,సర్కిల్ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఏఎస్ఐలు పాల్గొన్నారు.

## 35వ డివిజన్‌లో 'జగనన్న పాపాలు'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో జిల్లా ప్రధాన కార్యదర్శి & గోదావరి జోనల్ కన్వీనర్ తలాటం సత్య ఆధ్వర్యంలో సోమవారం జగనన్న పాపాలు అనే కార్యక్రమం 35వ డివిజన్ నూకాలమ్మ గుడి వద్ద జరిగింది. ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ 2019-24 మధ్యకాలం 60 నెలలలో జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్రంలో ఎలా జరిగిందో చూసి ప్రజలు భయభ్రాంతులు అవుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలు కోరుకుంటున్న మాట వాస్తవమే అని నిన్న ఒకటవ తేదీన కాకినాడలో పెన్షన్లు వగైరా సంక్షేమ పథకాల పేరుతో వేలాదిమందికి పంపిణీ జరిగింది సంతోషమే అనీ, కానీ ఈప్రాంతంలో ఉంటున్న మధ్యతరగతి ప్రజలు మాకష్టంతో ప్రభుత్వం వేస్తున్న అధిక పన్నులని చెల్లిస్తూ జీవిస్తున్న మాకు ఏలాంటి సంక్షేమ పథకాలు అందవనీ కానీ ఏరకంగా నష్టపోతున్నామో అని భయపడుతూ ఆందోళన చెందుతున్నారనీ, కరెంటు బిల్లులు, ఆషి పన్ను, ఆస్థుల రెజిస్ట్రేషన్ చార్జీలు, ఆర్టీసి బస్ చార్జీలు, చెత్త పన్ను, నిత్యావసర సరుకులు, గ్యాస్ సిలిండరు ధర, పెట్రోల్, డీజిల్ పై అదనపు బాదుడు, వాహనాలపై హరిత పన్ను ఇవన్నీ పన్నులు అదనంగా పెంచి ముక్కుపిండి వసూలు చేస్తూ జగన్మోహన్ రెడ్డిని గెలిపించిన పాపానికి అనుభవిస్తున్నామను కుంటున్నారన్నారు. జగనన్న చేసిన పాపానికి మధ్యతరగతి ప్రజలు ప్రతి ఒక్కరూ ఇబ్బందిపడుతున్నారన్నారు. తాము ప్రతి ఇంటికీ వెళ్లి తాము చెప్పిన వాటిలో ఏఒక్కటి తగ్గిందన్నా మాట బేషరుతుగా వెనక్కి తీసుకుంటామన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకు ఇంతటి కష్టాన్ని అనుభవిస్తున్నామనీ మరొక్కసారి ఇలాంటి పొరపాటు చెయొద్దని మనవి చేస్తున్నామన్నారు. జనసైనికులు ఈ 21 రోజులూ నిరంతరం ప్రజలని చైతన్యపరచి ఉమ్మడి జనసేన తెలుగుదేశం పార్టీల ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు నగర ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, మనోహర్, శ్రీమన్నారాయణ, ఆకుల శ్రీనివాస్, ఏసుబాబు, శంకర్, పెద్దిరెడ్డి భాస్కర్, దుర్గాప్రసాద్, దారపు సతీష్, వంశీ, అగ్రహారం సతీష్, నగేష్, సాంబశివ, వాశిరెడ్డి సుబ్బారావు, అడబాల రాజేంద్రప్రసాద్, మరియా, హైమావతి, చోడిపల్లి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పల్స్ పోలియో విజయవంతం

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావుదొర**



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఐదేళ్ల లోపు చిన్నారులు అందరికీ పల్స్ పోలియోను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర తెలిపారు. జిల్లాలో వైద్య సిబ్బంది రెండు రోజులపాటు ఇంటింటా సర్వే నిర్వహించి పోలియో చుక్కలు వేయించుకొని చిన్నారులను గుర్తించి చుక్కలను వేయించడం జరుగుతుంది. జిల్లాలో 56 ప్రాథమిక వైద్య కేంద్రాల పరిధిలో 983 కేంద్రాలను ఏర్పాటుచేసి 1,41,297 మంది చిన్నారులకు పోలో చుక్కలు వేయడం జరిగిందన్నారు. అలాగే వలస ప్రాంతాల నుంచి వచ్చిన 2459 మందికి పోలియో చుక్కలు వేసేమన్నారు. జిల్లాలో 52 మొబైల్ టీమ్లు ఏర్పాటు చేసి మిగిలిన చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేస్తున్నామన్నారు. పిహెచ్ఎన్ రత్న కుమారి, హెచ్.వి. శాంత కుమారి, ఎం.ఎల్. హెచ్.పి. అనూష, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లలో సదుపాయాలు మెరుగు పర్చాలి

**- జిల్లా కలెక్టర్ విజయ సునీత**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ బూత్‌లలో మౌలిక సదుపాయాలు పక్కాగా ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ యం. విజయ సునీత పేర్కొన్నారు. సోమవారం గంగవరం మండలం జడేరు గ్రామంలో 34, 35 పోలింగ్ బూత్‌లను జిల్లా జిల్లా కలెక్టర్ విజయ సునీత, రంపచోడవ రం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ పరిశీలించడం జరిగి ంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ బూత్ లలో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమస్యలు ఉంటే ముందుగా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గంగవరం తహసీల్దార్ శ్రీమన్నారాయణ, సెక్టర్ అధికారి విశ్వనాథం తదితరులు ఉన్నారు.

## చికిత్స చేయించుకున్న గోపిని పరామర్శించిన సిటిజన్స్ ఫోరం సభ్యులు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** గుండెకు స్టంట్ వేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పుల్లేటికుర్రు గ్రామ మాజీ సర్పంచ్ కాండ్రేగుల గోపాలక్రిష్ణ(గోపి) ని సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు సోమవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వక్కలంక రాధాక్రిష్ణ, వెంకట్రావు, కుడిపూడి సత్యనారాయణ, శ్రీఘాకోళపు క్రిష్ణ, అయ్యగారి వెంకట్రామయ్య, బీర జగన్నాధం, బొక్కా సత్యనారాయణ, బెహారా వీర హనుమంతరావు, పాణింగపల్లి క్రిష్ణారావు, కాకర నర్సింహారావు, బ్రహ్మాండ శ్రీను, బెహారా శేఖర్ పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సీ ప్రకటించాలి

**- 10వ తేదీ బంద్‌కు సిపిఎం మద్దతు**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10వ తేదీన ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సీ ప్రకటించాలని, అలాగే జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని చేపట్టిన బంద్‌కు సిపిఎం పార్టీ పూర్తి మద్దతు ఇస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో రంపచోడవరం జిల్లా సిపిఎం పార్టీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ మార్చి 10వ తేదీన ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సీ ప్రకటించాలని, జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అడ్మిన్స్ తీసుకురావాలని, ఇలా పలు డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఏజెన్సీ బంద్‌కి సిపిఎం పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని, ఈ బందుకు సంఘీభావంగా మార్చి 8, 9 తేదీలలో రాష్ట్రంలోని గిరిజన జిల్లాలలో ఆదివాసీ జన రక్షణ దీక్షలు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, 8 9 తేదీల్లో జరిగే ఈ దీక్షలకు, 10వ తేదీన జరిగే బందుకు ప్రజలు పూర్తిగా మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. అటవీ సంరక్షణ చట్టం సవరణ చేసి భూములు లేకుండా పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని పైగా ఉన్న భూములు లాగేసుకుంటున్నారని, ఆదివాసీలపై విపరీతమైన దాడులు జరుగుతున్నాయని, ఆస్తులకు మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, ఈ విషయంలో విఫలమైన ప్రభుత్వాలకు రానున్న ఎన్నికలలో ప్రజలు గోరి కడతారన్నారు. గ్రామాలలో గ్రామసభలు గాని పంచాయతీ అనుమతులు గాని లేకుండా ఏజెన్సీ భూములను కార్పొరేట్ సంస్థలకు ధారాధత్తం చేస్తున్నారని, రాజ్యాంగంలో షెడ్యూల్ 5 కింద ఉన్న హక్కులను పూర్తిగా హరించేస్తున్నారని, వాటిని ఖాతరు చేయడం లేదని ఇలా రాజ్యాంగ ధిక్కరణ చేసి ఆదివాసి ఉనికిని దెబ్బతీస్తున్నారని, ఇటువంటి బిజెపి ప్రభుత్వానికి దానికి మద్దతు తెలుపుతున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం పార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తుందన్నారు. రానున్న ఎన్నికలలో సిపిఎం పార్టీ రంపచోడవరం నియోజకవర్గం నుండి పోటీ చేస్తుందని అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామన్నారు. ప్రస్తుతం ఇక్కడి ఎమ్మెల్యే ధనలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ప్రజలకు చేసింది ఏమైనా ఉంటే తెలియజేయాలని, వారు ప్రజలకు చేసింది ఏమీ లేకపోగా పోలవరం ప్రాజెక్ట్ కోసం తన సర్వస్వాన్ని అర్పించిన నిర్వాసితులకు చెల్లించాల్సిన ప్యాకేజీని చెల్లించకుండా వారిని నడి గోదారిలో ముంచారన్నారు.

అనంతరం రంపచోడవరం ఐటీడీఏ ఎదుట జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సీను ప్రకటించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేస్తున్న గిరిజన సంఘాలు నిరసన శిబిరం వద్దకు వెళ్లి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు, సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఈతపల్లి సిరిమల్లె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ వద్ద ఆదివాసీ నిరుద్యోగులు రాస్తారోకో



రంపచోడవరం, మేజర్ న్యూస్ : జీవో నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పించి తక్షణమే ఏజెన్సీ ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని కోరుతూ ఆదివాసీ నిరుద్యోగులతో రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ముందు సోమవారం ఆదివాసీ ఉద్యోగ జేఏసీ, ఆదివాసి జేఏసీ, అఖిలపక్షం నేతలు ధర్నా నిర్వహించారు. జీవో నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పించి, తక్షణమే ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని ఆదివాసీ ఉద్యోగ జేఏసీ, ఆదివాసీ జేఏసీ, అఖిలపక్ష నేతలు రంపచోడవరం ఐటీడీఏ ముందు రాస్తారోకో, ధర్నా మరియు ర్యాలీ నిర్వహించి అనంతరం ఐటీడీఏ పీవో సూరాజ్ గనోరే కు వినతిపత్రం ఇచ్చామని ఆదివాసి జేఏసీ రంపచోడవరం డివిజన్ కమిటీ అధ్యక్షులు కంగల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జనరల్ డిఎస్సీ 2024 లో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కాబట్టి ఏజెన్సీలో 100శాతం ఉద్యోగాలన్నీ ఆదివాసి నిరుద్యోగులతోనే భర్తీ చేయాలని, జీవో నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పించాలని, తక్షణమే ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ప్రకటించాలని, 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసీ ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టం చేయాలని, వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో భర్తీ చేయాలని,1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పీసా గ్రామ కమిటీలను ప్రకటించి పీసా గ్రామసభ తీర్మానాలను పటిష్టంగా అమలు చేయాలని, అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి కొండపాడు భూములకు పట్టాలు ఇవ్వాలని, జనరల్ డిఎస్సీ 2024 తక్షణమే రద్దుచేసి 50 వేల పోస్టులతో తక్షణమే మెగా డిఎస్సీ ప్రకటించాలని, జీవో ఎంఎస్ నెంబర్ 117 అప్రెంటిస్ విధానం తక్షణమే రద్దు చేయాలని, ఐటీడీఏ ద్వారా ఆదివాసీలకు ఉపాధి నిమిత్తం వ్యవసాయం, ఇతర పనిముట్లు ఆదివాసీలకే ఇవ్వాలని, ఆదివాసీ ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ, ఆదివాసీ జేఏసీ అఖిలపక్ష నేతలు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ముందు మహా ధర్నా, ర్యాలీ మరియు రాస్తారోకో చేయటం జరిగిందన్నారు. అనంతరం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరాజ్ గనోరే కు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కత్తుల ఆది రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, శిరసం బాలు దొర, కారం రామన్న దొర, కలుం సూర్య ప్రకాష్, పండా పవన్ కుమార్, మడకం వరప్రసాద్ దొర, కురసం వరలక్ష్మి, అడ్వకేట్ ఇల్లా చిన్నారెడ్డి, పోడియం పండు దొర, బి మంగిరెడ్డి, కారం సూరిబాబు, కుంజం అగ్గిదొర, వంతు బాలకృష్ణ, కడబాల రాంబాబు, సమర్థ కృష్ణ, కుండ్ల ఆదిరెడ్డి, బోడరపు కృష్ణ, వజ్ర అప్పారావు, విండెల కృష్ణారావు, కరుణ విలాస్, మట్ల కృష్ణారెడ్డి, గంటిమల్ల సత్యనారాయణ, కుండ్ల సాయిరాం రెడ్డి, నడిపూడి సంజీవరెడ్డి మొదలైన ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ, ఆదివాసీ జేఏసీ, అఖిలపక్షం నేతలు ఆదివాసి నిరుద్యోగులు 7 మండలాల నుండి సుమారు 400 మంది పాల్గొన్నారు.

# కోనసీమ తిరుపతి వెంకన్న పార్కింగ్ వేలం రూ.91,15,111లు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శ్రీనివాస ప్రాంగణంలో పార్కింగ్ ఫీజ్ వసూలు హక్కు కోసం నిర్వహించిన బహిరంగ వేలంలో 91,15,111 రూపాయలు ధరకు టెండర్ ఖరారు అయినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్ తెలిపారు. వాడపల్లి గ్రామానికి చెందిన సాధనాల పుల్లయ్య హెచ్చు పాటదారుడుగా నిలవడంతో టెండర్ ఖరారు చేసినట్లు తెలిపారు. గతేడాది పార్కింగ్ ఫీజ్ వసూలు నిమిత్తం రూ.55,65,569 ఆదాయం లభించగా ఈ ఏడాది 38,49,842 రూపాయలు అదనపు ఆదాయం లభించినట్లు తెలిపారు అలాగే శ్రీ స్వామివారికి భక్తులు సమర్పించే తలనీలాలు తీసుకువెళ్ళే హక్కు కోసం మరియు స్వామివారికి భక్తులు సమర్పించే బియ్యం తీసుకువెళ్ళే హక్కు కొరకు సోమవారం బహిరంగ వేలం నిర్వహించగా బాక్స్ టెండర్, ఈ టెండర్‌లో ఒక గుత్తేదారు మాత్రమే పాల్గొనడంతో బియ్యం, తలనీలాలు పాట వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ వేలం పాటలులో చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కమిటీ సభ్యులు ఉన్నారు.

## మత్స్యకారులకు న్యాయం చేయాలి

**- స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేత**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనల మేరకు జనసేన నాయకుడు ఆకుల శ్రీనివాస్ అఖిలపక్ష నాయకులతో కలిసి సోమవారం జిల్లా కలక్టరు కార్యాలయములో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో స్థానిక మత్స్యకారులకు న్యాయం చేయమని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆకుల శ్రీనివాస్ జిల్లా కలక్టరుకి వినతిపత్రాన్ని అందచేసి స్థానిక మత్స్యకారులకి జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. తరతరాలుగా ఈ వృత్తిని నమ్ముకుని కుటుంబాలని పోషించుకుంటూ జీవిస్తున్నారనీ, రకరకాల కారణాలతో వీరికి అన్యాయం జరుగుతోందనీ అందులో ఒకటి వీరిని సముద్రంలో వేటకి కొన్ని ప్రాంతాలకి వెళ్ళకుండా నిరోధించడం, వీరి వలలను కోసివేయడం, చమురు సంస్థలు వీరికి నష్టపరిహారాన్ని అందరికీ ఇవ్వకుండా అరకొరగా కొంతమందికి ఇవ్వడం లాంటివన్నారు. ఇంకా వేట నిషేధంలో కూడా లబ్దిదారుల జాబితాలోంచి రకరకాల కారణాలతో వీరి పొట్టకొడుతున్నారన్నారు. అధికారులు వీరి ఆందోళనపై దృష్టిసారించి తగుచర్యలు తీసుకుని న్యాయం చేయాలని జనసేనపార్టీ డిమాండ్ చేస్తోందనీ, వీరికి న్యాయం జరిగేదాకా ముత్తా శశిధర్ నాయకత్వంలో పోరాటం చేస్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'రంప' పురాతన శివాలయంలో ధ్వజారోహణం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం రంప గ్రామంలోని పురాతన శివాలయం వద్ద శ్రీ భ్రమాంబికా మల్లిఖార్జున స్వామివారి మాహాశివరాత్రి మహొత్సవాలు పురస్కరించుకుని సోమవారం ధ్వజారోహణం ఆలయ పురోహితులు గొడవర్తి ప్రసన్న కుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, ధర్మ ప్రచార సేవా భక్త మండలి సభ్యులు లీలానాగ గుప్తా, నల్లమిల్లి వేంకట రామారెడ్డి, భక్తులు పాల్గొన్నారు. గ్రామస్థులు కమిటీగా ఉన్న రంప పురాతన శివాలయం వద్ద మహాశివరాత్రి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ధర్మ ప్రచార సేవాభక్త మండలి సమన్వయ కర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి ఆలయ కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ రంప తిరునాళ్ళ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## సంక్షేమం అంటే ఇది కదా..



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** సంక్షేమం అంటే నిదర్శనం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనడానికి ఉదాహరణ,ఈ పెన్షన్ ఇచ్చే విధానం,వివరాల్లోకి వెళ్తే అల్సర్ కారణంగా వరరామ చంద్రాపురం, మండలం రేఖపల్లి, గ్రామానికి చెందిన వడ్డానపు రామారావు,(తండ్రి)నారాయణ రాజమహేంద్ర వరంలోని,ఒక ప్రయివేటు ఆస్పిటల్ ల్లో(సూర్య ఆస్పిటల్ల్లో)చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న వాలంట్రీ కొల్లిబోయిన దుర్గాప్రసాద్,చికిత్స పొందుతున్న వడ్డానపు రామారావుకి, పెన్షన్ అందజేశారు.ఇది ఒక వై.సి.పి.పార్టీ కే సాధ్యమని,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ప్రభుత్వం పేదల ప్రభుత్వం మని చికిత్స పొందుతున్న వడ్డానపు రామారావు పేర్కొన్నారు.

## ప్రశాంత్ వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా చూడాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ యం.విజయ సునీత పేర్కొన్నారు. సోమవారం రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయ సునీత, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు అయ్యేవరకు విద్యార్థులకు త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పరీక్షలు నిర్వహించే రూముల్లో వెలుతురు బాగా ఉండేలా లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో పాసైతే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట రంపచోడవరం తహసిల్దార్ ఎ.కృష్ణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ ఆందోళన







**– మత్స్యకారుల భారీ ఆందోళనకు మద్దతు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** సాధారణంగా ప్రతిపక్షంలో ఉన్నవారు ఆందోళన చేస్తారు. అధికార పార్టీ సర్ది చెబుతుంది. కానీ కాకినాడలో సోమవారం ఓ విచిత్రం చోటుచేసుకుంది. కాకినాడ, కాకినాడ రూరల్, పిఠాపురం నియోజకవర్గంలకి చెందిన మత్స్యకారులు గత కొంతకాలంగా ఓఎన్జిసి, గెయిల్, రిలయన్స్ తదితర సంస్థలు ఆయిల్ గ్యాస్ నిక్షేపాలు వెలికితీయడం వల్ల సముద్ర సంపద చనిపోతోంది, తాము నష్టపోతున్నాము, తమకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ సంస్థలు డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బాధిత మత్స్యకారులకు పరిహారం చెల్లిస్తున్నాయి. కానీ కాకినాడ జిల్లాకు వచ్చేసరికి మత్స్యకారులకు పరిహారం అందరం లేదు. దీంతో మత్స్యకారులు ఆందోళన చేపట్టారు.

రెండు రోజుల నుంచి కాకినాడలో మత్స్యకారులు చేసిన ఆందోళనలకు కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మద్దతు ప్రకటించారు. వారి పక్షాన పోరాడుతానని హామీ ఇచ్చారు. తాజాగా కాకినాడ రూరల్ ఉప్పలంకకి చెందిన వందలాది మంది మత్స్యకారులు సోమవారం ఆందోళనకు దిగారు. ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం వందల సంఖ్యలో మత్స్యకారులు భారీ ర్యాలీగా కాకినాడ నగరానికి తరలివచ్చారు. పోలీసులు ఆంక్షలు పెట్టినప్పటికీ లెక్క చేయలేదు. వీరి ఆందోళనకు సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు చంద్రశేఖర్ రెడ్డి, కురసాల కన్నబాబు, పిఠాపురం వైసిపి ఇన్చార్జ్, కాకినాడ ఎంపీ వంగా గీత, మత్స్యకార సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ తదితరులు మద్దతు ప్రకటించారు. వారితో కలిసి బైక్‌లపై పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓఎన్జిసి కార్యాలయం ముట్టడించారు.

మత్స్యకారులకు న్యాయం చేయాలి, లేనిపక్షంలో సంస్థ కార్యక్రమాలు నిలిపివేస్తామని ప్రజాప్రతినిధులు హెచ్చరించారు. అధికార పార్టీకి చెందిన ఎంపీ, ఓ ఎమ్మెల్సీ, ఇద్దరు ఎమ్మెల్యేలు తమకు అండగా ఉండడంతో మత్స్యకారులు రెట్టించిన ఉత్సాహంతో ఆందోళన చేశారు. ఓఎన్జీసీ కార్యాలయం మొత్తం ముట్టడికి గురైంది. పోలీసులు వచ్చినా ఏమి చేయలేని పరిస్థితి. ఒకరు మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే. మరో ఎమ్మెల్యే ముఖ్యమంత్రి జగన్‌కు సన్నిహితులు. మిగిలిన ఇద్దరు మహిళా ప్రతినిధులు కూడా అధికార పార్టీలో కీలకంగా ఉన్నారు. దీంతో పోలీసులు చోద్యం చూస్తూ ఉండిపోయారు. ఓఎన్జీసీ అధికారితో మాట్లాడారు. తక్షణం వారికి పరిహారం చెల్లించాలి, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏదైతే జరుగుతుందో అదే పరిహారాన్ని ఇక్కడ బాధిత మత్స్యకారులకు కూడా ఇవ్వాలి, వెంటనే సంస్థ అధికారులతో మాట్లాడండి,లేనిపక్షంలో తాడోపేడో తేల్చుకుంటమంటూ ఆ నలుగురు ప్రజాప్రతినిధులు అల్టిమేటం జారీ చేశారు. ఖచ్చితంగా విషయాన్ని సంస్థ చైర్మన్, ఎండి ల దృష్టికి తీసుకెళ్తామని కాకినాడ ఓఎన్జిసి ప్రతినిధి వారికి హామీ ఇచ్చారు. కాకినాడ నగరం మొత్తం మత్స్యకారుల ఆందోళనతో, నలుగురు ప్రజాప్రతినిధుల అనుచరులు, వైసిపి నాయకుల మద్దతుతో మార్మోగిపోయింది. ప్రతిపక్షాలు దీనిపై విమర్శలు కూడా చేశాయి. ఇంతకాలం సైలెంట్ గా ఉన్నారు. ఇప్పుడు ఎన్నికల కోసం ఇదంతా చేస్తున్నారు. పైగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి మత్స్యకారులను దూషించారు అంటూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అవుతోంది. మత్స్యకారులను తానేమీ అనలేదు, వారి వెంటే ఉన్నాను అని చెప్పేందుకే చంద్రశేఖరరెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారంటూ మత్స్యకార జనసేన నాయకులు ఆరోపించడం విశేషం.

## సారాబట్టీపై పోలీస్ దాడులు

**– 100 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం**
**– ఎస్ఐ రఘునాథరావు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని వాతంగి గ్రామ పంచాయతి ఓకుర్తి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో, అక్రమంగా సారాయి బట్టి నిర్వహిస్తున్న అదే గ్రామానికి చెందిన కుడుముల యేసుబాబు అను వ్యక్తి నిఅరెస్ట్ చేసి బట్టీ వద్ద 100 లీటర్ల బెల్లపు ఊట ను ద్వంసం చేసి, 05 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేసి కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ రఘునాథరావు తెలిపారు. వీటి విలువ సుమారు రూ 6500 ఉంటుందన్నారు. ముద్దాయిని రిమాండ్ నిమిత్తము జె ఎఫ్ సీఎం కోర్ట్ అడ్డతీగల తరలించగా మేజిస్ట్రేట్ 15 రోజులు రిమాండ్ విధించి నట్లు ఎస్ఐ తెలిపారు.

## రాక్ సిరమిక్స్‌లో జాతీయ భద్రత వారోత్సవాలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** స్థానిక రాక్ సిరమిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో జాతీయ భద్రత వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కల్లోల్ కుమార్ ఘోష్ భద్రత పతాకాన్ని ఎగురవేసి భద్రత వారోత్సవాలని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రత పాటించాలని తద్వారా పరిశ్రమ, సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని పిలుపును ఇచ్చారు. ఈ సందర్భంగా ఇతర ఉన్నతాధికారులు, హెడ్ హెచ్ ఆర్ అండ్ అడ్మిన్ టి నీరజ్ కుమార్, జనరల్ మేనేజర్ సప్లై చైన్ మానెజ్మెంట్ రాజిందర్ సింగ్ మాన్, టైల్స్ హెడ్ వినోద పైక వాసుదేవ, శానిటరీ వేర్ హెడ్ చెల్ల దుర్రై, పర్చేజ్ హెడ్ వెంకటేశ్వర రావు,ఈ హెచ్ ఎస్ మేనేజర్ బాలాజీ, పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ వి జి ఎస్ కుమార్, ఇతర కంపెనీ అధికారులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

## 107 సంవత్సరాలు వృద్ధురాలి పింఛన్ రద్దుపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణ పరిధిలో 28వ వార్డులో 107 సంవత్సరాల వయసు గల వృద్ధురాలికి పింఛను రద్దు కావడంపై పలువురు కౌన్సిలర్‌లు జిల్లా కలెక్టర్‌లకు ఫిర్యాదు చేశారు. ఒకే రేషన్ కార్డు పై ఇంట్లో రెండు పెన్షన్ గతంలో రాగా తాజాగా పించను అర్హత ఉన్న ఒంటరి మహిళ, వృద్ధురాలు అయిన 107 సంవత్సరాలు వయసున్న వృద్ధురాలికి వృద్ధాప్య పింఛన్ నిలిపోయినట్టు వార్డు కౌన్సిలర్ రెడ్నం సునీత ను ఆశ్రాయించగా రెడ్నం దొరబాబు, కౌన్సిలర్ లు నేతల హరిబాబు, గుబ్బలసత్య నారాయణ లు సోమవారం స్పందనలో కలెక్టర్ శుక్ల ను కలిసి ఫిర్యాదు చేశారు. దానితో కలెక్టర్ సంబంధిత అధికారులను అదేసిస్తూ 107 సంవత్సరాల వృద్ధురాలికి పింఛను పునరుద్దరించాలని సూచించారు.

## ఘనంగా తోట రాంజీ, సునీల్ గారి జన్మదిన వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రంలో జగ్గంపేట మండల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తోట నరసింహం తనయుడు యువనేత తోట శ్రీ రామ్ జీ మరియు కాకినాడ పార్లమెంట్ సమన్వయకర్త చలమలశెట్టి సునీల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు నాయకుల మధ్య కేకులు కట్ చేసి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నేత అత్తులూరి సాయిబాబు మాట్లాడుతూ ఇద్దరి నాయకులకు మంచి భవిష్యత్ ఉందని మనమందరం వారికి సహకరించాలని కోరారు. వై యస్ ఆర్ సీపీ సీనియర్ నేత ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి సునీల్ అని ఈసారి తప్పక విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తోట నరసింహం గారి వారసత్వంతో తోట రాంజీ గారు తండ్రి గెలుపుకు కృషిచేస్తూ, భవిష్యత్తులో మంచి నాయకునిగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తులా రాము,కరుటూరి వీర్రాజు, ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, చెరుకూరి జయరాజు, ఆకుల శ్రీధర్,రావుల గణేష్ రాజా,కొండ్రోతు పైడియ్య,సేవాదళ్ మండల అధ్యక్షులు కిలపర్తి వీరబాబు, సచివాలయ కన్వీనర్ రెడ్డి భాను ప్రతాప్,అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు,వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాక రాజ్ కుమార్, మేడిశెట్టి బాలకృష్ణ, బంటు బుజ్జిబాబు, దత్తి శ్రీనివాస్,పచ్చిపులుసు వీరబాబు,పల్లా రాము,మరుకుర్తి గంగాధర్, కొల్లు సతీష్,పడాల అచ్చారావు,మళ్ళివలస శ్రీహరి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు,మహిళా నాయకులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటకు ట్రైనీ ఐపీఎస్ నవజ్యోతి మిశ్రా



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట పోలీస్ స్టేషన్‌కు ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి నవజ్యోతి మిశ్రా సోమవారం ఉదయం విచ్చేశారు. ఈయన నేటి నుంచి నెల రోజులపాటు జగంపేట పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓగా విధులు నిర్వహించనున్నారు. ఈయనకు జగ్గంపేట సీఐ లక్ష్మణరావు,ఎస్సై నాగార్జున రాజు జగ్గంపేట స్టేషన్ పరిసర ప్రాంతాలను, స్టేషన్ విధి విధానాలను, రికార్డులను, సిబ్బంది పని తీరును వివరించారు.

## రోడ్‌షోని విజయవంతం చేయాలి

**– వై.సి.పి మండల అధ్యక్షుడు మాదిరెడ్డి సత్తిబాబు**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఆనంతబాబు, ఎమ్మె ల్యే నాగులపల్లి ధనలక్ష్మి, వాహన యాత్ర రోడ్ షోని విజయవంతం చేయాలని, వై.సి.పి. మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం గ్రామాలలో తిరిగి కేడర్ ను,అభిమానులను, కలిసి, వాహన యాత్ర,సంబంధించి రూట్ ప్లాన్ ఏలా అనే విషయంపై సమీక్షలు నిర్వహించారు.ఈసందర్భంగా పెద్దమట్టపల్లి గ్రామపం చాయతీ నెహ్రు కాలనీలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, మాట్లాడుతూ మండలంలో మనపార్టీ కార్యకర్తలు,నాయకులు వై.సి.పి. సానుభూతి పరులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని రోడ్ షోని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈసమావేశంలో జె.సి.ఎస్. మండల ఇంఛార్జ్ బొడ్డు సత్యనారా యణ,ఎస్.టి,ఎస్.సి, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిషన్ సభ్యులు చిక్కాలబాలకృష్ణ (బాలు), చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు,మండలసీనియర్ నాయకులు మామిడి రాజు,చీమల కాంతారావు,సచివాలయ కన్వీనర్ నాగేశ్వరరావు, అర్జున్,బీర బోయన మహేష్,వర్డ్ సభ్యులు సున్నం సుబ్బయ్య, రాజేష్, గుంపునపల్లి వీరస్వామి,తదితరులు హాజరయ్యారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర ప్రధానం




**–కొత్తపేట మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం**

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** సమాజంలో ప్రజా సమస్యల పరిష్కార విషయంలో జర్నలిస్టుల పాత్ర ప్రధానమైనదని ఆర్డీవో జి.వి.వి.సత్య నారాయణ, డిఎస్పీ కె.వి.రమణ లు అన్నారు.కొత్తపేట మండలంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన (అక్రిడిటేషన్) విలేఖర్లతో ఏర్పడిన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కె.వాణి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా ఆర్డీవో జి.వి.వి.సత్య నారాయణ , డిఎస్పీ.కే.వి.రమణ విశిష్ట అతిథిగా ఎంపిపి మార్గన గంగాధరరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేయాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షుడుగా జగతా రాంబాబు,అధ్యక్షుడిగా వేగిరౌతు శ్రీను, ప్రధాన కార్యదర్శిగా మట్టపర్తి జితేంద్ర కుమార్, ట్రెజరర్ గా శ్రీఘాకొల్లపు బాబీ, ఉపాధ్యక్షులుగా గెడ్డం సురేష్,నామాడి రాజేంద్ర ప్రసాద్, జాయింట్ సెక్రటరీలుగా అడపా ప్రసాద్, చోడపనీడి ఏసులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ జి.ఎలీషా,ఎస్.ఐ ఎం.అశోక్, అదనపు ఎస్.ఐ జ్వాలా సాగర్,అగ్నిమాపక అధికారి శ్రీనివాస్,ఎంఈఓ ఎం.హరి ప్రసాద్,సిడిపిఓ పి.శారద,సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్,ఏఓ జి.పద్మలత, ఏపిఎం విశ్వనాథ్,ప్రెస్ క్లబ్ సభ్యులు దారపు రెడ్డి సాయి, తక్కెళ్ళ అర్జున్,బొరుసు జానకి రామయ్య, వాకాడ బాబులు,నామాడి శివాజీ, బొరుసు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ పరీక్షకు ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీ

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి గురుకుల కళాశాలలో సోమవారం జరిగినఫస్టుఇయర్ ఇంగ్లీష్ పేపర్ పరీక్షకు ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీచేసింది.

334 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయాల్సి ఉండగా 322మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసినట్లు డిపార్ట్మెంట్ ఆఫీసర్ ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు.

# జగనన్నకు చెబుదాం -స్పందనకు 403 అర్జీలు



కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా..జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య, జెడ్పీ సీఈవో ఎ.శ్రీరామ చంద్రమూర్తి, డీఆర్వో డి.తిప్పేనాయక్, డీఆర్డీఏ కె.శ్రీరమణి, కాకినాడ డీఎల్డీవో పి.నారాయణమూర్తిలతో కలిసి జిల్లాల నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను సత్వరం పరిష్కారించవలసిందిగా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 403 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని సంబందిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలనన్నారు. అర్జీదారుల సమస్యలకు సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా పరిష్కార నివేదికలకు జతపరచాలని ఆమె తెలిపారు. రీ ఓపెన్ అయ్యే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించండి

**– కార్పొరేషన్ కమిషనర్ జే.వెంకటరావు ఆదేశం**
**– నగరపాలక సంస్థలో డయల్ యువర్ కమిషనర్, స్పందన**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ నిర్వహించారు. ఫోన్ ద్వారా ప్రజల నుంచి వచ్చిన వినతులను కమిషనర్ స్వీకరించారు. సుమారు 12 మంది వివిధ స్థానిక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమం జరిగింది.కమిషనర్ వెంకటరావు, అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు ప్రజా ఫిర్యాదులు తీసుకున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 16 మంది తమ సమస్యలను వివరించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి ఒక్క సమస్యకూ నాణ్యమైన పరిష్కారాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు వేగంగా పరిష్కరించడంతో పాటు అందుకు సంబంధించిన సమాచారాన్ని ఫిర్యాదుదారులకు కూడా తెలియజేస్తామన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం వరకు రాలేని ప్రజలు స్థానికంగా ఉండే సచివాలయాల్లో కూడా తమ సమస్యలను తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు. ఆ ధరఖాస్తులకు కూడా పూర్తి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఆర్థికపరమైన, న్యాయ సంబంధమైన అంశాలు మినహా మిగిలిన ప్రతి ఒక్క సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఈ పి. సత్యకుమారి,డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, డీసీపీ హరిదాస్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, ఈఈ మాధవి, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకాపా ఎంపీ అభ్యర్థి సునీల్ జన్మదిన వేడుకలు





**– పలువురు రక్తదానం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** వైకాపా కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకట్ నగర్‌లో ఉన్న పార్టీ కార్యాలయం నుంచి వందలాది మంది అభిమానులు, అనుచరులతో ర్యాలీగా బయలుదేరి జేఎన్టీయు ఎదురుగా ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్ చేరుకున్నారు. సునీల్ జన్మదినం ఆయన అభిమానులు ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున అభిమానులు,అనుచరులు, పార్టీ నాయకులు సునీల్ కు పుష్పగుచ్చాలు, నిలువెత్తు పూలదండలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ అభయ్ బ్లడ్ సెంటర్, రోటరీ బ్లడ్ బ్యాంక్, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకులు ద్వారా సుమారు 200 మంది రక్త దానం చేశారు. అనంతరం సునీల్ కు కాకినాడ ఎంపీ వంగా గీత, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబులతో పాటు పలువురు నాయకులు హాజరై పుష్ప గుచ్చాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సునీల్ మాట్లాడుతూ తన జన్మదినోత్సవానికి కాకినాడ పార్లమెంట్తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలువురు అభిమానులు హాజరయ్యారని వాళ్ళందరికీ ధన్యవాదాలు తెలిపారు. అక్కడ అభిమానులకు భారీ ఎత్తున భోజన వసతి ఏర్పాట్లు చేశారు. ఆయన జన్మదినం సందర్భంగా వేదిక వద్ద కోలాటాలు, డప్పు వాయిద్యాలు, కొమ్ము నృత్యాలు వంటివి ఏర్పాటు చేసి అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచారు. పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెసు అభ్యర్థి దవులూరి దొరబాబు, కాకినాడ రూరల్ వైయస్సార్ కాంగ్రెసు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కురసాల సత్యనారాయణ, కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న విద్యాసాగర్, వివిధ కార్పొరేషన్ డైరక్టర్ లు , మాజీ కార్పోరేటర్లు, వివిధ సంఘాల నాయకులు చలమలశెట్టి సునీల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పిఠాపురంలో పవన్ కోసం ప్రత్యేక పూజలు

**– పవన్ పిఠాపురంలో పోటీ చేస్తే లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తాం**
**– పిఠాపురం జనసేన నాయకులు పిల్లా శ్రీధర్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురంలో పోటీ చేస్తే లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకుంటామని జనసేన నాయకులు పిల్లా శ్రీధర్ అన్నారు. దత్తాత్రేయుడు ప్రథమవతారమైన పిఠాపురం శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయంలో... జనసేన నాయకులు పిల్లా శ్రీధర్ దీపిక దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు పవన్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పిల్లా శ్రీ ధర్ మాట్లాడుతూ... ఆ శ్రీపాద వల్లభ స్వామి ఆశీస్సులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఉండాలని, పొత్తులో భాగంగా పోటీ చేస్తున్న 24 ఎమ్మెల్యే సీట్లు, 3 ఎంపీ సీట్లలో జనసేన పార్టీ అభ్యర్థులు అత్యంత మెజార్టీతో ఎన్నికలలో గెలుపొందాలని కోరుకుంటూ... నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సూచనల మేరకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, స్వామివారికి 1008 కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి సమర్పించడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేయాలని, మునుపెన్నడు ఏ నాయకుడు సాధించని విధంగా అత్యధిక మెజారిటీతో లక్ష ఓట్ల పైన గెలిపించి తీరుతామని, ఎక్కడెక్కడ అయితే 24 ఎమ్మెల్యేలు, 3 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తున్నారో... వారంతా అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని శ్రీపాద శ్రీ వల్లభ స్వామి వారిని కోరుకున్నామని పిల్లా శ్రీధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసేన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



# ఘనంగా లైన్‌మెన్ దివస్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారి మార్గదర్శకాలు ప్రకారం మార్చి నాలుగో తేదీన లైన్‌మెన్ దివస్ ను కాకినాడ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను అందజేయడంలో క్షేత్రస్థాయి విద్యుత్ సిబ్బంది సేవలను, నిబద్ధతను అధికారులు కొనియాడారు. అదే విధంగా సిబ్బంది పాటించాల్సిన భద్రతా చర్యల గురించి కూడా తెలియజేశారు. లైన్‌మెన్ దివస్‌ను పురస్కరించుకుని ఉత్తమ సేవలందించిన ఆరుగురు సిబ్బందిని సత్కరించడం జరిగింది. ఈ సమావేశంలో టౌన్ 1,2 మరియు రూరల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ ఇంజినీర్లు, కాకినాడ డివిజన్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సారా బట్టీలపై సెబ్ పోలీసుల దాడులు



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సెబ్ అడిషనల్ ఎస్పి శ్రీలక్ష్మీల ఆదేశాల మేరకు పెద్దాపురం సెబ్ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) సిఐ ఏ.యు.బి.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సోమవారం పెద్దాపురం సెబ్ పరిధిలో గల మర్లావ గ్రామంలో రహస్యంగా నిల్వ ఉంచిన 400 లీ. బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 25లీ. సారాయితో పాటు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, అలాగే గండేపల్లి మండలం సుబ్బయమ్మపేట గ్రామంలో 400 లీ. బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 25లీ. నాటు సారాను స్వాధీనం చేసుకుని ఒక ముద్దాయిని అరెస్టు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సెబ్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ దాడులలో సెబ్ ఎస్సై ఏ.వి.వి.శ్రీనివాస్, డిటిఎఫ్ సిబ్బంది, సెబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నట్లు సిఐ తెలిపారు.

# అధినాయకుడితోనే మా ప్రయాణం జనసేన సైనికులు

### –జగంపేట నియోజకవర్గం

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టి పది సంవత్సరాలు అయినా ఆంధ్రప్రదేశ్ లో పార్టీ బలంగా ఉన్నా రాష్ట్ర శ్రేయస్సు కొరకు వ్యతిరేక ఓటు చీలకూడదని ఆయన ఎన్నో త్యాగాలు చేసి టీడీపితో పొత్తు పెట్టుకుని ఈరోజు తీసుకున్నా నిర్ణయానికి జనసేన సైనికులు అందరం కూడా కట్టుబడి పని చేస్తామని పవన్ కళ్యాణ్ ఏనిర్ణయం తీసుకున్నా ఆయనతోనే జగ్గంపేట నియోజకవర్గం జనసేన సైనికులు మేమంతా ఉంటామని తెలియజేశారు ఇటీవల పవన్ కళ్యాణ్ గారు తీసుకున్న నిర్ణయానికి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతోమంది ఇంచార్జులు మనస్థాపన చెందిన మాట వాస్తవమే కేవలం రెండు రోజులలోనే ఆలోచించి సర్దుకుపోయి తాడేపల్లి గూడెం సభని విజయవంతం చేసారు అలాగే జగ్గంపేట నియోజకవర్గం లో పాటంశెట్టి సూర్య చంద్ర గారు గత ఆరు సంవత్సరాలుగా పార్టీలో ఉంటూ కష్టపడుతూ వచ్చారు ఆయన కూడా మనస్థాపించారు దానికి మద్దతుగా జనసేన సైనికులు నిలిచారు కానీ దాన్ని ఆయుధంగా తీసుకొని ఆయన పవన్ కళ్యాణ్ గారు నిర్ణయానికి వ్యతిరేకంగా దీక్ష చేపట్టి ఆయన ఆవేశపూరితంగా నేను ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని చెప్పి స్వచ్ఛందంగా దీక్ష విరమించడం జరిగింది. అలాగే నిన్న రాజుపూడి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గ నాలుగు మండలాల నుంచి కూడా జనసేన సైనికులు పిలిచి మీ అభిప్రాయాలు తెలియజేయండి దాన్నిబట్టి నిర్ణయం తీసుకుందాం మన భవిష్యత్ కార్యక్రమం రాజకీయ భవిష్యత్తు గురించి మాట్లాడుకుందాం అని చెప్పేసి ఆయన పిలుపునిస్తే వందలాది మంది జనసేన సైనికులు ఆ



సభలో పాల్గొని కొంచెం మంది మీరు పార్టీలో ఉండాలి మీ కష్టానికి తగిన ఫలితం వస్తుందని చెప్పి సలహాలు చెప్పిన ఆయన ఏ మాత్రం పట్టించుకోకుండా ఆయన సొంత నిర్ణయం ఇండిపెండెంట్ గా పోటీ చేసి సామాన్యుడిగా నేను అసెంబ్లీకి వెళ్తాను నన్ను పవన్ కళ్యాణ్ నమ్మలేదని ఆవేదంతోనే మాట్లాడి ఆయన జనసేన పార్టీలోనే ఉంటూ జనసేన జెండాతోటే ఉంటూ నేను ఇండిపెండెంట్గా పోటీ చేస్తానని చెప్పారన్నారు. మబ్బి పెట్టే మాటలు మాట్లాడి జనసేన సైనికుల్ని మోసం చేస్తున్నారని తెలియజేశారు ఆయన నిజంగా ఇండిపెండెంట్ గా నేను పోటీ చేసి గెలుస్తాను అని అన్నారు. ధైర్యం ఉంటే పార్టీ కండువా తీసి పక్కనపెట్టి పవన్ కళ్యాణ్ గారి బొమ్మ పక్కనపెట్టి ఆయన నిర్భయంగా ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగి గెలిచి అసెంబ్లీకి వెళ్లాలని అని హెచ్చరించారు. అంతేతప్ప మోసపూరితమైన మాటలతోటి అమాయకులైన జనసేన సైనికుల్ని మోసగించే విధంగా నేను జనసేన పార్టీలోనే ఉంటాను పవన్ కళ్యాణ్ గారు నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేస్తాను అని మాయ మాటలు చెప్పి జనసేన సైనికులు ఎవరు నమ్మవద్దని మనందరం పవన్ కళ్యాణ్ గారిని చూసి ఆయన సిద్ధాంతాలు విధానాలు నచ్చి పార్టీలోకి వచ్చినవాళ్ళాం పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్న మన రాష్ట్ర శ్రేయసు కోసం పనిచేద్దాం. అలాగే పార్టీలో పని చేసే వాళ్ళందరికీ న్యాయం చేసే విధంగా పవన్ కళ్యాణ్ గారు భవిష్యత్తులో కార్యాచరణ చేస్తారని పూర్తి విశ్వాసంతో మాట్లాడారు అలాగే జనసేన పార్టీలో మొదటి నుంచి కష్టపడిన ప్రతి ఒక్కరు కూడా జనసేన పార్టీ అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధన కోసమే పని చేస్తారని స్వార్ధానికి స్వలాభానికి చూసుకొరని అలాంటి జనసేన సైనికులే పార్టీలో ఉన్నారని నేటికీ నాటికి ఏనాటికి కూడా పవన్ కళ్యాణ్ గారి నిర్ణయాన్ని శిరసా వహిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీలో కొనసాగుతానని మోసపురీత మాటలు చెప్పే పాఠంశెట్టి సూర్యచంద్రకి ఇక్కడ జనసైనికులు ఇచ్చే సందేశం ఒకటే మీరు మీద ఉన్న ఆరోపణలు నిజం అవుతాయని మీ మీద ఇంకా వ్యతిరేకత పెరుగుతుందని భయంతోటి నేపంతోటి మీరు ఇంకా జనసేన పార్టీలోనే కొనసాగుతాను అని మాయమాటలు చెబుతున్నారని అది సబబు కాదని తెలియజేశారు ఈ సభాముఖంగా ఈ పత్రిక సమావేశం పరంగా మీకు తెలియ చేసేది ఒకటేనని మీరు జనసేన సైనికుల్ని మోసం చేయొద్దని మీరు పార్టీ నుంచి బయటకు వెళ్లకుండా జనసేన పార్టీలోనే కొనసాగి మీరు నిన్న మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకొని జనసేన పార్టీలో కొనసాగితే కచ్చితంగా మంచి భవిష్యత్తు ఉంటుందని మీకు పవన్ కళ్యాణ్ గారు కచ్చితంగా భవిష్యత్తులో న్యాయం చేస్తారని తెలియజేశారు మీకు న్యాయం జరిగే విధంగా జనసేన పార్టీ పెద్దలతో మాట్లాడి మాటలతో సామ్రాసంగా మన చక్కబెట్టుకొని రావచ్చని మనందరం ఏకమవుదాం అని సూర్య చంద్ర గారికి తెలిపారు.

### 14వ వార్డులో శానిటేషన్ మెరుగుపరచాలని స్పందనలో ఫిర్యాదు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో 14వ వార్డులో శానిటేషన్ మెరుగుపరచాలని కోరుతూ సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోరుకొండ ప్రశాంత్ తెలుపుతూ వార్డులోని లూథరన్ హైస్కూల్‌కు చెందిన క్వార్టర్స్ శిథిలావస్థలో ఉన్నాయని, వీటిని చాలా కాలం నుంచి ఉపయోగించకపోవడంతో చిట్టడవిని తలపిస్తుందని, వీటిలో విషపురుగులు చుట్టుప్రక్కల ప్రాంతాల వారి ఇళ్ళల్లోకి వెళ్ళడంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని, వీటిపై పురపాలక సంఘంలో ఫిర్యాదు చేసిన స్పందించిన దాఖలాలు లేవని ఆయన తెలిపారు. దీనిపై ఆర్డీఓను ప్రాంత ప్రజలందరూ కలిసి వినతిపత్రం అందజేశారు.

## వ్యవసాయంపై అవగాహన, అనుభవం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో సోమవారం ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ కళాశాల, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయంపై అవగాహన మరియు పని అనుభవ కార్యక్రమం వ్యవసాయ కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో అగ్రికల్చర్ సిబ్బందికి నిర్వహించారు. ఈ సందర్భంగా బి.రమాదేవి తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని కావున ప్రతీ ఒక్క రైతు ఇటువంటి అవగాహన కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ పంటలలో అధిక దిగుబడులు సాధించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎం.రమ్యశ్రీ, వై.సాక్షిరెడ్డి, ఎన్.శిరీష, ఎస్‌కె.ఉస్మాని, రైతులు పచ్చిపాల యేసు, కర్రి బుల్లి గంగ, కర్రి వీరభద్రరావు, కర్రి బాబ్జి, పిడుగు సూర్యనారాయణ, కోన రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. రైతులకు ఎలుకల నివారణపై అవగాహన కల్పించి, ఎలుకల మందు పంపిణీ చేశారు.

## ఆర్డీఓ స్పందనకు 7 అర్జీలు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 7 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ ఏఓ కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఏఓ సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష, హౌసింగ్ ఏఇ రవిశంకర్, హెచ్‌డబ్ల్యూఓ విశాలాక్షి, డిఎల్‌పిఓ కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, నారాయణ, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

### వడ్లమూరులో శాంతి భద్రతలపై ప్రజలకు అవగాహన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, వడ్లమూరు గ్రామంలో సోమవారం కాకినాడ జిల్లా ఎస్పి ఎస్.సతీష్‌కుమార్, డిఎస్పి కె.లతాకుమారి సూచనల మేరకు పెద్దాపురం సిఐ వై.రవికుమార్ ఆధ్వర్యంలో సచివాలయం వద్ద ప్రజలకు శాంతి భద్రతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ తెలుపుతూ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆవేశాలకు గురై జీవితాలను నాశనం చేసుకోవద్దని, ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రజలు ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి కార్యవర్గ సభ్యులు కంటే వీర్రాఘవరావు, వడ్లమూరు టిడిపి అధ్యక్షులు దేవళ్ళ సతీష్, దేవళ్ళ వరప్రసాద్ (బోస్) మహిళా పోలీస్ వెంకటలక్ష్మీ, పంచాయతీ సెక్రటరీ కళావతి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### బాబూషూరిటీ భవిష్యత్ గ్యారెంటీలో కేశవ్‌కు సన్మానం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** బాబు షూరిటీ భవిష్యత్ గ్యా రెంటీ కార్యక్రమం నియోజకవర్గం లో మొదటి ప్లేస్ లో రాజవొమ్మంగి మండలం ఉండడానికి అహర్నిశలు కృషి చేసినటీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ ని రంపచోడవరం లో టీడీపీ పెద్దలు సన్మానించారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకం గా తీసుకుని రాష్ట్రం లోని ప్రతి ఇంటికి ప్రతి కుటుంబానికి తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత చేయబోయే సూపర్ 6 కార్యక్రమాలు,బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం రంపచోడవరం నియోజకవర్గం లో మొదటి ప్లేస్ లో రాజవొమ్మంగి మండలం ఉంది, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివాజీ రాజు మండల పార్టీ ప్రెసిడెంట్ గొల్లపూడి పెద్ది రాజు ఆధ్వర్యంలో లో ముప్పన కేశవ్ ని సోమవారం రంపచోడవరం నియోజక వర్గ సమన్వయ కమిటీ మీటింగ్ లో నియోజక వర్గ పర్యీలకులు యెర్ర వేణు గోపాల్ రాయుడు,మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇన్చార్జి వంతల రాజేశ్వరి,మాజీ ఎమ్మెల్యే లు శీతంసెట్టి వెంకటేశ్వర రావు ,చిన్నం బాబు రమేష్ లు సన్మానించడం జరిగింది , ఈ సందర్భంగా కేశవ్ మాట్లాడుతూ ఇంతటి విజయానికి కృషి చేసిన 5 గురు యూనిట్ ఇంచార్జెలు,52 మంది బూత్ ఇన్చార్జి లు...వారికి సహకరించిన కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలానే నియోజకవర్గం లో బూత్ ఇన్చార్జిలల్లో టాప్ 3 లో ఉన్న అద్దేపల్లి చిన్నారావు, చెక్కా లోవరాజు,పెద్దాడ నూకరాజుని ఈ కార్యక్రమంలో సన్మానించడం జరిగింది.

## బేవరేజ్ హమాలీలకు ధరలకనుగుణంగా కూలిరేట్లు పెంచాలి



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట, ఐ.ఎం.ఎల్ డిపో : ఏపీ బేవరేజ్ హమాలి యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సామర్లకోట ఐఎంఎల్ డిపో వద్ద మార్చి 5 ఛలో విజయవాడ జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, డిపో అధ్యక్షులు బి.ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి వి.అప్పలరాజు మాట్లాడుతూ, వేతన ఒప్పందం ముగిసి నాలుగు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటికీ చర్చలు ప్రారంభించలేదని తక్షణమే ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు బాక్సుకి పది రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు, దశాబ్దం తరబడి పనిచేస్తున్న ఇప్పటికీ పిఎఫ్, ఈఎస్ఐ లేదని తక్షణం చెల్లించాలన్నారు. 4 తరగతి ఉద్యోగులుగా గుర్తించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో భాగంగా కార్మికులకు తక్షణం భీమా వర్తింపచేసి కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. పై డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, డిమాండ్లు సాధించుకునే అంతవరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిపో ఉపాధ్యక్షులు వి.కొండలరావు, సంఘం గౌరవ అధ్యక్షులు బాలం శ్రీనివాస్, అమలకొండ సోమేశ్, వెన్నెల గోవింద్, పప్పుల సత్తిబాబు, నాళం తిరుమలరావు, శివ, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య నందు మహిళా చట్టాలపై సదస్సు



గండేపల్లి, మేజర్ న్యూస్ : సూరంపాలెంలో గల ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్ ) కళాశాల నందు మహిళలు వారికి సంబంధించిన చట్టాల గురించి అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. డోలా సంజయ్.ఎస్ తెలిపినారు. ఈ కార్యక్రమమునకు పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులైన డా. కె. దీప దైవ కృప మరొక ముఖ్య అతిథిగా పాల్గొనుట జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ మహిళలందరూ ముఖ్యముగా యువతులందరు సమాజమునందు జరిగే మోసములందు అప్రమత్తంగా ఉండవలెనని, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా స్త్రీ పురుషులకు సమాన హక్కులు అవకాశాలు రాజ్యాంగ కల్పించిందని, స్త్రీలకు సంబంధించిన చట్టాల గురించి తెలుసుకొని వాటి ద్వారా రక్షణ పొందవలెనని తెలుపుతూ, వారికి చెందిన చట్టములైన బాల్య వివాహ నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం మొదలైన చట్టాల గురించి విపులముగా తెలిపినారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. డోలా సంజయ్.ఎస్ మాట్లాడుతూ భారత దేశము నందు మహిళపై రోజురోజుకు అనేక నేరాలు జరుగుచున్నవని, ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగం మహిళలకు అనేక చట్టాలు తీసుకువచ్చిందని, వాటిలో ఐపీసీ, సి ర్ పీసీ వంటివి ఎన్నో ఉన్నాయని తెలిపినారు. ఈ కార్యక్రమునందు మరో అతిథి జగ్గంపేట సర్కిల్ ఇనస్పెక్టర్ శ్రీ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించిన ఈవ్ టీజింగ్ కేసులు ఎక్కువగా నమోదవుచున్నావని, వాటికి సంబంధించిన అనేక చర్యలు తీసుకొనుట జరుగుచున్నవని తెలిపినారు. ఇంకను ఈ కార్యక్రమమునందు పెద్దాపురం బార్ కౌన్సిల్ సభ్యులు మరియు న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అంతయు కళాశాల విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్స్ డా. ఎన్. వి. లలిత మరియు శ్రీ కాపుల కళ్యాణి ల ఆధ్వర్యమునందు జరిగింది.

### 8వ రోజు కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకంలో పాల్గొన్న పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ భవాని శంకరానంద స్వామి



**– ఘనంగా త్రయంబకేశ్వర స్వామి కళ్యాణం రుద్ర హెూమం నిర్వహణ**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఈనెల 26 నుండి మార్చి 7వ తేదీ వరకు జ్యోతుల నెహ్రూ కుటుంబం ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం మార్చి 4వ తేదీ సోమవారం 8వ రోజు విఘ్నేశ్వర పూజ, పరిషత్ పంచగవ్య ప్రాసన, గోపూజ, మహా వ్యాసము రుద్రాభిషేకము, బిల్వార్చన, కుంకుమార్చన, రుద్ర హెూమం ,వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ మణి, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు పీటలపై కూర్చుని త్రయంబకేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్థివలింగ మహా రుద్రాభిషేకంలో పాల్గొన్న శ్రీ నవశక్తి క్షేత్ర విశ్వ ధర్మ పరిరక్షణ వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ భవాని శంకరానంద స్వామి హాజరై మహా రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. వేలాదిగా భక్తులు పాల్గొని తమ స్వహస్తాలతో కోటిపార్థీవలింగాలకు అభిషేకం నిర్వహించారు. గోకవరం గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక ధార్మిక సేవకులు కంబాల శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు. పులిహెూర, చక్కర పొంగలి, దద్దోజనం ప్రసాదం భక్తులందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భవాని శంకరానంద స్వామి మాట్లాడుతూ సృష్టికి మూలం ఓంకార శబ్దమని ముక్కోటి దేవతలను మనం దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేసిన జ్యోతుల నెహ్రూ కైలాసమే ఇక్కడ నిర్మించారన్నట్టుగా ఎంతటి చక్కని దేవాలయాలు నిర్మించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలను ప్రతిష్టించారు. మహా రుద్రాభిషేకం కార్యక్రమం చేయడం అనితర సాధ్యమని అన్నారు. సాయంత్రం ప్రవచనాల సందర్భంగా శివతత్వం గురించి వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాదిగా భక్తులు వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## పోలీసు స్పందనకు 70 అర్జీలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ సోమవారం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయం నందు"స్పందన" కార్యక్రమం నిర్వహించారు.స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్.పి. ప్రత్యక్షంగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను విని, సమస్యలను సత్వరం పరిష్కరించవలసినదిగా సంబంధిత పోలీస్ అధికారులకు తగు ఆదేశాలను జారీ చేసారు.'స్పందన' కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదుదారులకు ఉచిత భోజన సదుపాయంను కాకినాడ రామారావుపేటకు చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ డి.పి.ఆర్. స్వామి, అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా కల్పించినారు. "స్పందన" కార్యక్రమానికి మొత్తం 70 ఫిర్యాదులు రాగా (మహిళలు-44 & పురుషులు-26 ), వాటిలో సివిల్ వివాదాలకు సంబంధించి-23, కుటుంబ తగాదాలు-19 మరియు ఇతర సమస్యలకు సంబంధించిన 28 ఫిర్యాదులు అందినవి. సదరు ఫిర్యాదులపై సమగ్ర విశ్లేషణ చేసి, సంబంధిత సర్కిల్ మరియు స్టేషన్ అధికారులు సత్వరం విచారణ పూర్తి చేసి, పరిష్కారం చేయాలని, తగు సూచనలు మరియు ఆదేశాలు జారీ చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్.పి.(అడ్మిన్) ఎం.జె.వి. భాస్కరరావు మరియు డి.టి.ఆర్.బి. ఇన్స్పెక్టర్, ఎస్.ఐ. లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ, బీజేపీ పార్టీలను గద్దె దించండి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ గోడపత్రిక సోమవారం ఆవిష్కరించారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి పరిపాలనలో రంపచోడవరం నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రంపచోడవరం డివిజన్ కమిటీ ప్రతినిధులు విమర్శించారు. బిజెపి, వైసిపిలను గద్దె దింపాలని కోరుతూ స్థానిక పార్టీ కార్యాలయంలో గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవరం నియోజకవర్గం ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అభివృద్ధి చెందడం లేదని, ప్రజలు మార్పు కోరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నియోజకవర్గం పరిధిలో నేటికీ విద్యా వైద్యం, మౌలిక సదుపాయాలు అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. పోలవరం నిర్వాసితులు ఉండటానికి ఇళ్లు, పొట్ట నింపుకోవడానికి ఉపాధి లేక ఆకలితో అలమటిస్తున్నారని కుమార్ అన్నారు. నియోజకవర్గం ప్రజలు ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో మార్పు కోరుకోవాలని కోరారు. భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ తరపున నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా దోమంత విశ్వనాథంను పోటీ చేయాలని పార్టీ డివిజన్ కమిటీ నిర్ణయించినట్లుగా కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మండలాల కార్యదర్శులు అబ్బాయి దొర, బాల్ రెడ్డి, ఇల్లా కృష్ణారెడ్డి, దొమంతు విశ్వనాథం, నాయకులు మాధవి, సీత, నడిపి రెడ్డి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు చార్జీలను భారీగా పెంచిన జగన్ ప్రభుత్వం

**– కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందన్న వంకతో పథకాలలోంచి పేరు తీసివేత**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కరెంటు బిల్లుల చార్జీలను 8 సార్లు పెంచాడనీ, కరెంటు బిల్లు ఎక్కువుందన్న పేరుతో పేరుతో పథకాలలోంచి పేరు తీసేస్తున్నరనీ కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిట్టి ఇంచార్జ్ ముత్తా శశిధర్ మండిపడ్డారు. సోమవారం ముత్తా శశిధర్ నాయకత్వంలో పాలిక శివ ఆధ్వర్యంలో స్థానిక 13వ డివిజన్ సాంబ మూర్తి నగర్ 3వ వీధి ప్రాంతంలో కరెంట్ బిల్ పెంచిన జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కరెంటు బిల్లుల చార్జీలను 8 సార్లు పెంచాడనీ, కరెంటు బిల్లు ఎక్కువుందన్న పేరుతో పేరుతో పథకాలలోంచి పేరు తీసేస్తున్నరనీ, అన్నింటిమీదా కళ్ళుపచ్చుబడే రీతిలో పన్ను వేయడానికి సిద్ధం అని అంటూ రకరకాలుగా ప్రజల రక్తాన్ని పీల్చిపిప్పి చేస్తేందుకు మళ్ళీ ముందుకు వస్తున్నాడనీ జీవితాలు దుర్లభం చెసేసాడనీ, పెంచడానికి ఇంకా ఏం మిగిలిందో ప్రజలకు అర్థం కావడంలేదన్నారు. రానున్న రోజులలో జనసేన తెలుగుదేశంల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాకా ఈపనికిమాలిన చెత్తపన్నులని తీసి ప్రజల మన్నన తీసుకుంటామని అందుకు మేము సిద్ధం అని నినదించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.